క్లుప్తంగా

నేడు కలెక్టర్, ఎమ్మెల్యే పర్యటన

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా కలెక్టర్ హన్మంతు కే జెండగే రానున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ప్రారంభిస్తారని తెలిపారు. డీఈఓ ఎస్.ప్రశాంత్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితలు హాజరవుతారని తెలిపారు.

మిగులు భూములు నిరుపేదలకు పంచాలి


మాట్లాడుతున్న గోద శ్రీరాములు

భువనగిరిటౌన్ : మండలం, పట్టణ పరిధిలోని వందల ఎకరాల ప్రభుత్వ మిగులు భూములను నిరుపేదలకు పంచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. ఆదివారం ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, నాయకులు దాసరి లక్ష్మయ్య, మల్లేశం, బద్దం వెంకటరెడ్డి, షర్ఫుద్దీన్, బబ్బురి అంజమ్మ ,ఎస్ కే అమీర్, నాగపురి ఉన్నారు.

బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా విన్‌సెంట్


నియామక పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

భువనగిరి : బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గురిజాల విన్‌సెంట్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం విన్‌సెంట్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్రిష్టియన్ మైనార్టీ నాయకులు పోలిశెట్టి మార్కు,కాటా సలోమాన్, మాదాను జోసెఫ్,అమృతయ్య, స్లీవరాజు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

రామన్నపేట : మండల కేంద్రంలో డాక్టర్ ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో నల్లగొండకు చెందిన రోహిత్ ఆస్పత్రి సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. వైద్య శిబిరంలో కంటి, గొంతు, చెవి, ముక్కు సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నితీషా, రోహిత్, మేనేజర్ ఎం.రాజకాంత, పాస్టర్ రేపాల ప్రకాష్‌గుప్త, పాఠశాల కరస్పాండెంట్ జేఎస్ మార్టిన్, అబ్రహంకుమార్, హిస్కియా పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున్ ఖర్గే జన్మదినం


కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : మండలకేంద్రంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుభాష్ సెంటర్‌లో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, ఎండీ రెహాన్, ఎండీ అక్రం , మహ్మద్ నాజర్, కె.అబ్రహంకుమార్, ఆముద లక్ష్మన్, కోట సుధాకర్, గురుకు శివ, గొలుసుల ప్రసాద్, గోదాసు శ్రీను, లవనం సాయి, మహ్మద్ రిజ్వాన్,మోటె క్రాంతి, శ్రీకాంత్, అజార్, ఇనాయతుల్లాబేగ్, లవనం లక్ష్మన్, కక్కిరేణి రవీందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

మోటకొండూర్: రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేదకు చేరేలా కొర్రీలు పెట్టకుండా అమలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె వెంకన్న, మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, మంచాల రాధమ్మ, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, కర్నాకర్, భిక్షం, రాములు, ప్రదీప్‌రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్లన్నీ బురదమయం

- వర్షాకాలం వస్తే తప్పని తిప్పలు
- నడుద్దామన్నా వీలుకాని పరిస్థితి
- అంతర్గత రోడ్లు మరీ దారుణం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


ఆత్మకూరు(ఎం): అధ్వానంగా కాటేపల్లి-ముత్తిరెడ్డిగూడెం రోడ్డు

ఆత్మకూరు(ఎం): మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి రహదారులన్నీ బురదమయమయ్యాయి. పలుచోట్ల ద్విచక్రవాహనం పైనే కాదు.. కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు. ఇళ్లల్లోని ప్రజలు వీధుల్లోకి రావాలంటేనే ఎక్కడ కాలు జారిపడి పోతామోనని వణికిపోతున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధి బురదమయంగా మారగా.. కప్రాయపల్లి నుంచి కాటేపల్లి వరకు వెళ్లే రోడ్డుపై అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది.

అడ్డగూడూరు : ఏళ్ల తరబడి రోడ్లకు మరమ్మతులు చేయకపోవడం, ప్రస్తుతం కురుస్తున్న వానలకు మండల, గ్రామ రహ దారులైతే మరీ దారుణంగా తయారయ్యాయి. కంకర తేలి కొన్ని రోడ్లు అధ్వానంగా ఉంటే మరికొన్ని రోడ్లు గుంతలమయంగా మారి ప్రయాణమే నరకప్రాయంగా తయారయ్యాయి. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో రాత్రివేళల్లో సరిగా కనిపించక గుంతల్లో పడి వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. మండల కేంద్రంలోని చౌల్లరామారం – అడ్డగూడూరు వెళ్లే ప్రధాన బీటీ రోడ్డుపై ఏర్పడిన పెద్ద పెద్దగుంతల్లో వర్షపు నీరు నిలవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అడ్డగూడూరు– కోటమర్తి గ్రామానికి వెళ్లే ఎక్స్ రోడ్డు, అడ్డగూడూరు– బొడ్డుగూడెం గ్రామానికి వెళ్లే చౌరస్తా రోడ్డంతా గుంతలమయంగా మారడంతో వర్షపు నీరు చేరి ఎక్కడ గుంతలున్నాయో.. ఎక్కడ రోడ్డు ఉందో తెలీని పరిస్థితి నెలకొంది. దీంతో పలువురు వాహనదారులు గుంతలో పడి గాయాలైన సంఘటనలు ఉన్నాయి. వాహనాల్లో ప్రయాణం సరికదా.. కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఉన్నాయని పలువురు వాపోతున్నారు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.


ఆత్మకూరు(ఎం) : బురదమయంగా మారిన అంగడి రోడ్డు


అడ్డగూడూరు : ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నిలిచిన వర్షపునీరు


అడ్డగూడూరు : కోటమర్తి గ్రామానికి వెళ్లే చౌరస్తా వద్ద ఇలా..

23న భువనగిరి మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్ ఇన్



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం లోపించి ఉందా.. కాలువల్లో మురుగు నీరు నిలిచి ఉందా.. రహదారుల పక్కన, ఖాళీ ప్రదేశాలు, ఇళ్ల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకు పోయి ఉన్నాయా.. డ్రెయినేజీలు, రోడ్లు సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా, అయితే మీ సమస్యలపై నేరుగా మున్సిపల్ కమిషనర్‌తో ఈ నెల 23వ తేదీన 'సాక్షి' ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.


రామాంజులరెడ్డి, మున్సిపల్ కమిషనర్, భువనగిరి

తేది. 23.07.2024 మంగళవారం
సమయం : ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు

డయల్ చేయాల్సిన ఫోన్ నంబర్ :
9392205913

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ విప్


కాంగ్రెస్‌లో చేరినవారితో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలం పల్లెపహడ్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రభుత్వ విప్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. రుణమాఫీ అనంతరం రైతులు చాల సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పోకల రామచంద్రు, ఆకుల అంజయ్య, కోల సత్తయ్య, ఇందూరి లింగయ్య, కొప్పె బీరయ్య, సుంకరి ప్రవీణ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సుబ్బురు వెంకటేశ్వర్లు, నాయకులు బత్తిని ఉప్పలయ్య, పోకల భిక్షపతి, జీడి ఎలందర్, పోరేండ్ల లింగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని బోగారం ప్రాథమికోన్నత పాఠశాల 2002–03బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శ్రీరాములు, మంజుల, పద్మ, మమత, వెంకన్న విద్యార్థులు గణేష్, సురేష్, మల్లికార్జున్, క్రిష్ణ, చిరంజీవి, కుమార్, అనిల్, ఆంజనేయులు, మహేష్, నరేష్, మల్లేష్, నాగమణి, చంద్రకళ, సరస్వతి, విజయశాంతి, ప్రియాంక, మాధవి, వనజ, నాగలత, లావణ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి


యాదగిరిగుట్ట : కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

యాదగిరిగుట్ట: ఈ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేషం అన్నారు. యాదగిరిగుట్టలో ఆదివారం జిల్లా తరగతులకు సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27, 28న రామన్నపేటలో నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల గణేష్, కొబ్బరి కాయల హమాలి యూనియన్ నాయకులు సుక్క పెద్ద వెంకటయ్య, నగేష్, అనిల్, సిద్దయ్య పాల్గొన్నారు.

జిల్లా తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 27,28న రామన్నపేటలో నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా తరగతులను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ – సీఐటీయూ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం దానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, వసంత, వరలక్ష్మి, భూలక్ష్మి, వెంకటేశం, కృష్ణ, యాసీన్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజు

వలిగొండ : ఈ నెల 30న మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ శాసనమండలి సభ్యుడు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ నెల 23,24 తేదీల్లో గ్రామ పంచాయతీల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 27న మండల వ్యాప్త సమస్యలపై తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, పీజీ రెడ్డి, కర్ణకంటి యాదయ్య, బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం, కవిడే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'కాలకంఠ శతకం' పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నర్సింహా రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని సత్సంగ జ్ఞాన మందిరంలో సాహితీ పీఠం ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన కవి వడ్డేపల్లి రాజేశ్వర్ రచించిన కాలకంఠ శతకం పుస్తకాన్ని ఆదివారం జాతీయ తెలుగు పీఠం అధ్యక్షులు డాక్టర్ నలవోలు నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్యాలు చదివిన వ్యక్తికి సంస్కారం , జ్ఞాపకశక్తితో పాటు సరైన నడవడిక అలవడుతుందన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి మాట్లాడుతూ వడ్డేపల్లి రాజేశ్వర్ పద్యాలు రాసి, దానిని పుస్తకంగా తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల అసోసియేటెడ్ ప్రొఫెసర్ తడక యాదగిరి, పద్య కవి డాక్టర్ పాండాల మహేశ్వర్, కవయిత్రి రాపోలు అరుణస్వామి, తేజ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, రాపూరి వనజ, రాపోలు అరుణస్వామి, గుంటి దయానంద్, గజ్జెల రామకృష్ణ, దోర్నాల కృష్ణపంతులు, దోర్నాల నర్సింహ, దోర్నాల శేషగిరి, కొండల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల మహోత్సవం


బోనమెత్తిన శివసత్తు

భువనగిరి : పట్టణంలోని బహర్‌పేటలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని శివసత్తుల పూనకాలతో పోచమ్మ తల్లి దేవాలయనికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ్మ, పడిగెల రేణుకప్రదీప్, దర్గాయి హరిప్రసాద్, నాగరాజు, విజేయందర్,త శ్రీకాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపల్లికి చెందిన మాసంపల్లి పరుశురాం ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం అతడి స్నేహితులు కలిసి రూ. 50వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆవుల సత్యనారాయణ, నాగరాజు, మైసూరా రెడ్డి, బోళ్ల ఐలయ్య, తిరుమలేష్, రామ్, రెబ్బాస్ నరేష్, ఆకుల మహేష్, తుమ్మల శేఖర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

భువనగిరి : పట్టణంలోని పలు ఆలయాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాగసాయినగర్‌లోని రాగ పూజిత దత్త షిరిడి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బండారు శ్రీనివాస్ రావు, మంచాల నవీన్, బింగి నాగేశ్వర్, మాదాసు గోవర్ధన్, స్వామి, నవీన్, కోటేశ్వర్ పాల్గొన్నారు.

రమణేశ్వరంలో..

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లిలోని రమణేశ్వరంలో ఆదివారం సిద్ధగురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో బంగారు శివలింగం, ఆదిపరాశక్తి అమ్మవారు, శిరిడిసాయినాథులకు విశేష ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మండలంలోని చీమలకొండూర్‌లో గల షిరిడిసాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వే డుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బిచ్చాల వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో ఆదివారం గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి సూరోజు లక్ష్మణాచారి కుటుంబ సభ్యులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు కె.మహేందర్, ఆలయ అర్చకుడు నాగరాజు, భక్తులు సోమయ్య, బాలాజీ, దయాకర్ రెడ్డి, గడ్డం నర్సింహ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పలు ఆలయాల్లో గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రఘునాథపురం గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి గురు పూజ, రామకృష్ణసాయి మందిరంలో శ్రీ షిరిడిసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలో గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పండిట్ కోటి దంపతులు, వల్లె వెంకట్‌రెడ్డి, నోముల యాదగిరి, నోముల శంకర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలం కేంద్రంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం అన్నపూర్ణేశ్వరి ఆశ్రమ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు బబ్బూరి మౌనిక శ్రీధర్‌గౌడ్, గౌళికార్ అరుణ రాజేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ పూజారి చంద్రశేఖరశాస్త్రి ఆధ్వర్యంలో హోమాలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని సాయిబృందావనంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వశాంతి సాయిసమాజ్ ప్రచార్‌ట్రస్ట్ అధ్యక్షుడు ఘంటా నారాయణస్వామిజీ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.


భూదాన్‌పోచంపల్లి : సాయిబృందావనంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


రామన్నపేట : బేతోజు సత్యనారాయణ శాస్త్రిని సన్మానిస్తున్న గ్రామస్తులు


గుండాల : సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మోత్కూరు : సాయిబాబా దేవాలయంలో..

భక్తాంజనేయస్వామి దేవాలయంలో..

పట్టణ కేంద్రంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో గురుపౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కడవేరు వెంకటేశం, భోగ విజయకుమార్, సీత కృష్ణ, దోర్నాల శ్రీనాథ్, యాదగిరి, కరుణాకర్, యాదగిరి, వెంకటేశం, రవ్వ లక్ష్మయ్య, శోభ, జయమ్మ, దుర్వాసులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షీరాభిషేకం, ఘటాభిషేకం, పుష్పార్చన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, ఎస్.సిద్దారెడ్డి, రామచంద్రయ్య, వెంకన్న, ఎస్.శ్రీనివాస్, బాల్‌లింగం, రామచంద్రయ్య, శ్రీశైలం, అనిల్‌శర్మ, శ్రీనివాస్‌రెడ్డి, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

బొమ్మలరామారం : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని సాయిదత్త పీఠాధిపతి శ్రీ రామానంద ప్రభూజీ అన్నారు. మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలోని సాయిధామం సేవాశ్రమంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవచనాలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.


రాజాపేట : రఘునాథపురంలో..


ఆత్మకూరు(ఎం) : సాయిబాబా దేవాలయంలో ..


బొమ్మలరామారంలో..

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిష్టాఫర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శిగా ఎక్కలదేవి శ్రీనివాస్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్గోని శ్రీనివాస్, ఎస్ కే చాంద్, గంధమల్ల మల్లమ్మ, ఐటిపాముల పుష్ప, మల్లం వెంకటేశం, మంటి రమేష్, బంధారపు రాములు, కన్నెకంటి శ్రీనివాసాచారి, మంటి లింగయ్య, మంటి శంకర్, మల్లేశం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న క్రిష్టాఫర్

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి కాలనీలో బీఆర్ఎస్ యూనియన్ నాయకుడు పసుల పక్కీర్, బట్టు బుచ్చమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం మృతుల కుటుంబాలను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన గాంధీనగర్‌కు చెందిన యువజన నాయకుడు రుద్రపల్లి గణేష్‌ను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మల్లేష్, లక్ష్మినర్సింహా రెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, మహేంద్రనాథ్, దబ్బెటి శైలజ, ఇంద్రజ్యోతి, సోంమల్లు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

ఆత్మకూరు(ఎం): లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని రహీంఖాన్‌పేటలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పె శ్రీశైలం, పీఏసీఎస్ డైరెక్టర్ తాల్లపెల్లి స్వామి, నాయకులు తాల్లపెల్లి శివయ్య, కడారి రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుంచి విద్యార్థులకి స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం తీరుగా విద్యార్థులకి వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థుల విషయంలో నూతన ప్రభుత్వం చిన్న చూపు చూడడం సిగ్గుచేటన్నారు. కొన్ని వేల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల చాలా మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు నష్ట పోతున్నారన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఈర్ల రాహుల్, సహాయకార్యదర్శి నేహాల్, ఉపాధ్యక్షుడు ఈర్ల కార్తీక్, పట్టణ నాయకులు భవానీ శంకర్, సతీష్, శ్రీధర్, సన్నీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.